# <u>పత్రికా ప్రకటన</u>

**తేది.30 .12.2017.**

## బ్యాగ్‌లు మరియు పర్సుల్లో నగదు, బంగారం దొంగిలించే పాత మహిళా నేరస్తులు అరెస్ట్

***వారి వద్దనుండి సుమారు రూ. 5.45 లక్షల చోరీ సొత్తు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు ది.30.12.17న గవర్నర్‌పేట సౌత్‌ఇండియా షాపింగ్ మాల్ వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న నలుగురు మహిళలను గమనించి అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో వీరు బ్యాగుల్లో నగదు పర్సులను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో వారిని అరెస్ట్ చేసి, రూ.5.45 లక్షల విలువ చేసే 36 గ్రాముల బంగారం మరియు నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>అరెస్టు కాబడిన నిందితులు:</u>**

**1) పశ్చిమ గోదావరి జిల్లా దువ్వ గ్రామానికి చెందిన గండికోట నూకాలమ్మ అలియాస్ ఉయ్యాల నూకాలమ్మ (25)**

**2) తూర్పు గోదావరి జిల్లా, మండపేట గ్రామానికి చెందిన నక్కా కొండమ్మ అలియాస్ ఊటుకూరి కొండమ్మ (30)**

**3) పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంకు చెందిన ఉయ్యాల బలుసలమ్మ (58)**

**4) పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంకు చెందిన ఉయ్యాల మరియమ్మ అలియాస్ నక్కా మరియమ్మ (35)**

పై మహిళా నిందితులు నలుగురు బంధువులు వీరు కృష్ణాజిల్లా ఆగిరిపల్లి ప్రాంతంలో తాత్కాలిక నివాసం ఏర్పరచుకుని, విజయవాడలో ఆటోలలో ప్రయాణం చేస్తూ ప్రయాణీకులను ఏమార్చి వారు ఏమరుపాటుగా ఉండే సమయాన్ని ఆసరాగా తీసుకుని వారి వద్ద ఉండే బ్యాగులు మరియు చిన్న పర్సుల జిప్‌లను అలికిడి లేకుండా చాకచక్యంగా తీసి, అందులో ఉండే నగదు మరియు నగలను దొంగిలించి, బాధితులు తేరుకునేలోపుగా అక్కడి నుండి జారుకుంటాడు.

అలాగే విజయవాడ బస్టాండ్‌లో రద్దీగా ఉండే బస్సులవద్ద, కనకదుర్గమ్మ గుడివద్ద, బ్యాంకులవద్ద, రద్దీగా ఉండే ప్రాంతాలలో కాపుకాసి బ్యాగులు, బ్యాగుల జిప్పులను తీయుట మరియు కత్తిరించడం, ప్యాంట్ జేబులలో ఉన్న నగదు మరియు బంగారమును చాకచక్యంగా దొంగిలించి వారి చేతివాటాన్ని ప్రదర్శిస్తారు.

**ఈ పాత మహిళా నిందితులు గతంలో విశాఖపట్నం జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా, తూర్పు గోదావరి జిల్లాలో పలు ప్రాంతాలలో నేరాలు చేసి జైలుకు వెళ్ళడం జరిగింది.**

వీరు జైలు నుండి బైయిలు పై బయటకు వచ్చి మరలా వారి పాత ప్రవృత్తిని మానక విజయవాడలో 2017 సంవత్సరంలో **గవర్నరుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో-4, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-4, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో-3, ఉయ్యూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 మొత్తం 15 నేరాలకు పాల్పడ్డాడు.**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ నేరాలను అరికట్టి నిందితులను పట్టుకునేందుకు పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై సిసిఎస్ పోలీసు బృందాలు నగరంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.30.12.17న గవర్నర్‌పేట సౌత్‌ఇండియా షాపింగ్ మాల్ వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న నలుగురు పాత మహిళా నేరస్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.5.45 లక్షల విలువ చేసే 36 గ్రాముల బంగారం మరియు నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--